GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 19-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# వంట గ్యాస్ సిలిండర్ల కొరత

- గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సెంటర్లలో నో స్టాక్ బోర్డులు
- గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న వినియోగదారులు
- కట్టెల పోయ్యిలపై వంటలు అసహనంతో రగులుతున్న మహిళలు
- మహిళలతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడడం కష్టం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం మండల కేంద్రంలోని ఇండెన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మాణిక్య నిలయ ఇండెన్ గ్రామీణ వితరాక్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ముందు"నో స్టాక్"బోర్డు దర్శనం ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం కొరత లేదంటూ పార్లమెంటు సమావేశాలలో చెబుతున్నప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ కోసం నిత్యం గ్యాస్ ఆఫీసు చుట్టూ తీరుగుతున్న వినియోగదారులు. గ్యాస్ సిలిండర్లు లభించకపోవడంతో గ్రామిణా ప్రాంతాల్లోని మహిళలు కట్టెల పోయ్యిలపై వంటలు చేసుకుంటున్నారు.

2లో



# ఎస్సీ పథకాల అమలుకు బ్యాంకర్ల సహకారం అవసరం

- స్వయం ఉపాధి యూనిట్లకు వేగంగా రుణాల మంజూరు
- కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం
- 202526 కార్యాచరణ ప్రణాళికపై చర్చ
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ
- బ్యాంకులు త్వరితగతిన కాన్సెంట్ ఇవ్వాలి
- అధికారులతో సమన్వయం అవసరం
- ఎస్సీ ఆర్థికాభివృద్ధికి పథకాల ప్రాముఖ్యత
- సబ్సిడీతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

2లో



## ఘనంగా సరస్వతీ విద్యాలయం 35వ వార్షికోత్సవం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు వివిధ రకాల వేషధారణతో మంచి డ్యాన్సులు నాటికలు వేసి అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని క్రమశిక్షణ అలవాటు చేసుకుని సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని రేపటి దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు,ప్రిన్సిపల్ పంజాబల నరసయ్య గౌడ్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ప్రస్తుతం డాక్టర్స్ గా, పోలీసులుగా,చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ఇంకా



మంచి మంచి ఉన్నత స్థానాలలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం అధ్యక్షుడు ఐలయ్య గౌడ్,నేతాజీ యువజన మండలి అధ్యక్షులు మురళీకృష్ణ, మల్లేశం గుప్తా, ప్రభాకర్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ శేఖర్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ పథకాల అమలుకు బ్యాంకర్ల సహకారం అవసరం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 18:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల కింద జిల్లాకు కేటాయించిన యూనిట్లకు బ్యాంకులు వేగంగా రుణాలు మంజూరు చేసి లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల కార్యాచరణ ప్రణాళిక 202526 కింద సంగారెడ్డి జిల్లాకు మంజూరైన యూనిట్లకు రుణాల మంజూరుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్‌తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో అమలు చేస్తున్న ఈ పథకాల కింద బ్యాంకులు సమయానికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటారని, అనంతరం స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ద్వారా అర్హుల ఎంపిక




పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకులు త్వరితగతిన కాన్సెంట్ ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని, పథకాల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధికి ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రుణ సదుపాయాలతో లబ్ధిదారులు స్వయం ఉపాధి ఏర్పరుచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బ్యాంకులు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ పాండు కోరారు.

# శంకర్ పల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలే యాదయ్య

**రంజాన్ కిట్లను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపాలిటీ కేంద్రం ఎస్ఎం ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ సోదరులకు కార్యక్రమం మరియు రంజాన్ కిట్లను పంపిణీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసిన మైనార్టీ సోదర సోదరీమణులకు, పెద్దలకు నా హృదయపూర్వక నమస్కారాలు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఈ ఇఫ్తార్ విందులో మీ అందరితో కలిసి పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. రంజాన్ మాసం అనేది సహనం, దానం, ప్రేమ, సౌహార్దానికి ప్రతీక. ఈ పవిత్ర కాలంలో మనం ఒకరినొకరు అర్థం చేసుకుని, సమాజంలో ఐక్యతను పెంపొందించుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా మైనార్టీ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉంది. చేవెళ్ల నియోజకవర్గంలో మైనార్టీ సోదరుల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము. మీకు అవసరమైన ప్రతి సహాయం అందించడానికి నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను. ఈ రంజాన్ మాసం మీ అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నాను. మీ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మైనార్టీ సోదరులు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ముందుల సామేల్ ఇంటిపై దాడినీ ఖండిస్తున్నాం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** తుంగతుర్తి ఎమ్మెల్యే ముందుల సామేలు ఇంటిపై బీజేపీ చేసిన దాడినీ కండిస్తున్నాం అని బహుజన సంఘర్షణ సమితి (బి ఎస్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇది సాధారణ ఘటన కాదు ఇది మనువాద దుష్టశక్తుల అసలు రూపం బయటపడిన ఘట్టం అని అన్నారు. శతాబ్దాలుగా దళిత, బహుజన సమాజాన్ని అణగదొక్కుతూ, మోసం చేస్తూ వచ్చిన మనువాద శక్తులు, ఇప్పుడు ప్రశ్నించే గొంతులను భయపెట్టడానికి,బెదిరించడానికి, దాడులకు దిగుతున్నాయి. ఎమ్మెల్యే మందుల సామెల్ సంస్కృత మంత్రాల పేరుతో జరుగుతున్న మోసాలను ప్రశ్నించడం, బ్రాహ్మణిక వాదాన్ని సవాలు చేయడం ఇది ఆయన రాజ్యాంగబద్ధ హక్కు అని కానీ ఆ హక్కును సహించలేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుబంధ గుంపులు దాడులకు దిగడం చూస్తుంటే, ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదంలో ఉందో అర్థమవుతోంది, ఒక దళిత ఎమ్మెల్యేను బహిరంగంగా అవమానించడం, "బిడ్డ" అంటూ తక్కువ చేసి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడడం, తర్వాత ఆయన ఇంటిపై దాడి చేయడం ఇది యాదృచ్ఛికం కాదు. ఇది స్పష్టమైన మనువాద అహంకారం. ఇది దళితులపై కొనసాగుతున్న సామాజిక దాడుల మరో రూపం అని అన్నారు.నేను గట్టిగా హెచ్చరిస్తున్నాను.దళిత బహుజనులపై దాడులు చేస్తే మేము చూస్తూ ఊరుకోము. మేము వెనక్కి తగ్గేది లేదనీ,ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న కుట్రలను బయటపెట్టాలి, దళిత ప్రజాప్రతినిధుల భద్రతకు హామీ ఇవ్వాలి, ద్వేష ప్రసంగాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి,దళితులపై దాడులు ఆపాలి,మనువాదాన్ని తిప్పికొట్టాలి,రాజ్యాంగాన్ని కాపాడాలనీ అన్నారు.బహుజన శక్తి ఏకమైతే మనువాదం కూలిపోతుందనీ,దళిత బహుజనుల గౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుందినీ బహుజన సంఘర్షణ సమితి ఎప్పుడు బహుజనుల హక్కుల, ఆత్మగౌరవం కోసం పోరాడుతూనే ఉంటుదని అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చ్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరాభవ నామ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని,సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



# వంట గ్యాస్ సిలిండర్ల కొరత

కట్టెలు కూడా దొరకు కూడా కొరత ఏర్పడవచ్చునని వాటికి కూడా ధరలు పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాల ముందు చూపు లేకపోవడం నిర్లక్ష్యం వలననే ఈ గ్యాస్ కష్టాలు. సామాన్యులకు బహిరంగ మార్కెట్లో కొనుగోలు తలకుమించిన భారంగా మారింది. ప్రభుత్వాలు చెప్పేదోకటీ చెసేదోకటీ అంటున్న సామాన్య ప్రజలు.గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో వినియోగదారులకు కనీస మర్యాద లేదని, సరైన సమాచారం ఇవ్వటంలేదనీ, వినియోగదారులు సెంటర్లలో గ్యాస్ సమాచారం అడిగితే చీదరించుకోవడం, నీ ఇష్టం ఉన్న చోట చేప్పుకోమనీ అనడం జరుగుతుందని అంటున్న వినియోగదారులు.ఆన్లైన్ బుకింగులు ఎన్నిసార్లు చేసిన కాకపోవడం.చేసినను ఓటీపీ రాకపోవడంతో ఏమిచెయ్యాలో తెలియక ప్రజలు గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల చుట్టూ తిరగడం. ఏవేవో నెంబర్లు ప్రకటిస్తు ప్రజలను మభ్యపెడుతున్నా గ్యాస్ కార్పోరేషన్లు.కానీ ఏ నెంబర్ మన్నికలో లేవు. ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్న ప్రజలు.



# సూరారం ప్రభుత్వ పాఠశాలలో విత్తన బంతుల తయారీ కార్యక్రమం

ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మెతుకు పురుషోత్తం రెడ్డి




క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా జరిగిన విత్తన బంతుల తయారీ కార్యక్రమం మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం మరియు అడవుల పెంపకమే లక్ష్యంగా మహదేవ్‌పూర్ మండలంలోని సురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భారీ ఎత్తున విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంపొందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎకో-క్లబ్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టి, ఎరువు మరియు దేశవాళీ విత్తనాలతో (వేప, నేరేడు, చింత మొదలైనవి) వందలాది విత్తన బంతులను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహదేవ్‌పూర్ మండల విద్యాధికారి మరియూ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యార్థులు ప్రకృతి పట్ల ఇటువంటి బాధ్యతను ప్రదర్శించడం శుభపరిణామం. ఈ విత్తన బంతులే రేపటి కాలంలో దట్టమైన అడవులుగా మారుతాయి అని కొనియాడారు. ఎన్.జి.సి ద్వారా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ విత్తన బంతులను రాబోయే వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలలో మరియు అటవీ ప్రాంతాలలో వెదజల్లడం జరుగుతుందని ఆయన వివరించారు. విత్తన బంతుల ప్రాముఖ్యత తక్కువ ఖర్చు అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ మొక్కలను పెంచే అవకాశం ఉంటుంది. నేరుగా వెళ్లలేని కొండలు, గుట్టల ప్రాంతాల్లో వీటిని విసరడం ద్వారా అడవులను పెంచవచ్చు. మట్టి పొర ఉండటం వల్ల పక్షులు, కీటకాల నుండి విత్తనాలకు రక్షణ లభిస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల విద్యాధికారి & ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయ బృందం జరుపుల రవీందర్, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు చల్ల కవిత దేవి, కార్తీక్, మనోహర దేవి, మేరీ భాయి, సునీల్, మధుకర రెడ్డి, అనిత లతా, చంద్రమౌళి, నగేష్, గోపీకృష్ణ, రాజయ్య, రామన్న తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ



క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :మార్చి 18: భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం జర్నలిస్టుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది. చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు వారి హక్కులేనని, వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని,యూనియన్‌లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్న తీరు అభినందనీయం అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రెస్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, అత్యంత ఘనంగా ప్రెస్ క్లబ్ 24 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామని, సీనియర్ పాత్రికేయులు మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం, ఈ రోజు ప్రఖ్యాత జర్నలిస్టుల చిత్రపటాలతో ప్రెస్ క్లబ్ కు వన్నె తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్.హెచ్ 2843 జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేపి జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త,కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేపి నగర అధ్యక్షుడు వి.ఆర్.ఎమ్. వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేష్, వెలిగొండ వెంకట్, ఒరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీష్, కందరబోయిన నాగకృష్ణ, పాగ యోనా, వేములకొండ రమేష్, మామిడాల వీరబాబు, యేలిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేష్, పోయిలబోయిన శ్రీను, వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్, మద్దెల చెన్నప్ప, చిన్నంశెట్టి రాంబాబు, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బునాదిగాని చెరువులోకి గోదావరి జలాలు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే కుంభంకే దక్కుతుంది



క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో గల పునాదిగాని చెరువులోకి గోదావరి జలాలు తెచ్చి ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష తీర్చిన ఘనత భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటిఅనంతరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో కాంగ్రెస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన దూరాలోచన ప్రతిఫలమే నేటి బునాది గాని చెరువు నిండి బీట్లు పారిన వరి పోలాలకు నీరు అంది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చేందుకు గతంలో మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారికి ఈ ప్రాంత ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు : కరస్పాండెంట్ మంజుల




క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: తెలుగు నూతన సంవత్సర వేడుకలు (ఉగాది) రాకముందే మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైసింగ్ స్టార్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఉగాది పచ్చడి పంపిణీ, మరియు సాంప్రదాయ వంటకాలతో ముందస్తు ఉగాది వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆరు రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని (వేపపువ్వు, బెల్లం మొదలైనవి) తయారు చేసి విద్యార్థులకి పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ మంజుల పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆశ్రమ విద్యార్థులకు బట్టలు పంచిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



రామంతపూర్, మార్చి 18(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ రామంతపూర్ డాన్ బాస్కో అనాథ పిల్లల ఆశ్రమంను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆశ్రమ ఫాదర్తో మాట్లాడటం జరిగింది. డాన్ బాస్కోలో ఉంటున్న చిన్నారులు చదువులలో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్యం సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని గోపి రజక అన్నారు. ప్రతిఒక్కరు సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని చేయించాలని అన్నారు. 'పే బ్యాక్ టు సొసైటీ ' అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను గుర్తుచేసుకున్నారు. చిన్నారులకు, తెలుగు రాష్ట్రాల రజక బంధుమిత్రులకు ముందస్తుగా తెలుగు నూతన సంవత్సర, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



చౌటుప్పల్, మార్చి 18, క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో తాడూరు వెంకట్ రెడ్డి తండ్రి స్వర్గీయ తాడూరి బుచ్చి రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని తాడూరి బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితోపాటు ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, పబ్బు రాజ్ గౌడ్,వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలి: మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్



**రామకృష్ణాపూర్ మార్చి 18 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి పురపాలక సంఘానికి ఇటీవల జరిగిన రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తేదీ (13 ఫిబ్రవరి 2026) నుంచి 45 రోజులలోపు అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలను అందజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అభ్యర్థులందరూ నిర్ణీత ఫారంలో ఎన్నికల ఖర్చు వివరాలను ఈ నెల 27వ తేదీ లోపు క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఎన్నికల ఖర్చు నమోదు కోసం అవసరమైన ఫారమ్‌లు మున్సిపల్ కార్యాలయంలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిర్ణీత గడువులోగా వివరాలు సమర్పించని పక్షంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మరిన్ని వివరాల కోసం పనివేళల్లో పురపాలక సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ మారుతి ప్రసాద్ సూచించారు.

## విశాలభారతిలో ఘనంగా ఉగాది వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 18, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లోని విశాల భారతి హైస్కూల్ నందు ముందస్తు ఉగాది ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాల భారతి హైస్కూల్ కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... సృష్టి ఆరంభానికి సూచికగా ఉగాది పండగ జరుపుకుంటారని, ఉగాది పర్వదిన విశిష్టతను, వసంతకాలం తెలుగు నెలలలో మొదటి పండుగని, షట్ రుచులు మానవ ఆరోగ్యానికి ఏ విధంగా ఉపయోగపడతాయో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాల భారతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సుగంధ రైతులకు నిధులు మంజూరు చేయండి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** సుగంధ పంటలు సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా, సాంకేతికంగా ఆదుకునేందుకు అవసరమైన వివిధ పథకాల కింద నిధులు మంజూరు అయ్యేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు వరంగల్ రీజనల్ నూతన డిప్యూటీ డైరెక్టర్ రామన్నను జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. బుధవారం వరంగల్ స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో కేరళ రాష్ట్రం నుండి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామన్నను సాంబశివరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుగంధ,వాణిజ్య పంటగా మిర్చి పెద్ద ఎత్తున సాగు అవుతుందని మిర్చి రైతుల కోసం స్పైసెస్ బోర్డు నుండి ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద సాంకేతిక సాగు పద్ధతులను ప్రోత్సహించేలా నిధులు మంజూరు చేయాలని అదే విధంగా పసుపులో నూతన వంగడాల సాగును ప్రోత్సహించేందుకు కార్యాచరణ రూపొందించి నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి పసుపు పరిశోధన స్థానం నుండి నూతన పసుపు వంగడాల విత్తనాలను రైతులకు పంపిణీ చేసేందుకు స్పైసెస్ బోర్డ్ తో కలిసి పని చేయుటకు తమ ఎఫ్ పి ఓ సిద్ధంగా ఉందని ఇందుకోసం ములుగు జిల్లా ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పైసెస్ బోర్డు రీజనల్ సెమినార్ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ రామన్న మాట్లాడుతూ వివిధ పథకాల నిధులు కోసం బోర్డు ప్రధాన కార్యాలయానికి కార్యాచరణ పంపిస్తామని నిధులు మంజూరు కాగానే అమలు చేసి త్వరలోనే అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు స్థానిక అధికారులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.



## మంథని మాజీ శాసనసభ్యుడు చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు



వేడుకలు ఘనంగా నిర్వహించిన కమలనాథులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి సందర్భంగా మహాదేవపూర్ ప్రభుత్వ సామజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్గీయ చంద్రుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి,రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది,అలాగే బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ చంద్రుపట్ల రాంరెడ్డి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో జన్మించారని, వారు ఖమ్మం పల్లి సర్పంచ్ గా, రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి, ఎంపిపి గా,.మంథని శాసన సభ్యులుగా ఎదిగారని, రాంరెడ్డి ఈరోజు భౌతికంగా మా నుండి దూరమైనా, కానీ ప్రజల గుండెల్లో చిరకాలం కొలువై ఉంటారని, వారు రైతు పక్షపాతి అని, నిరంతరం రైతుల కోసం శ్రమించేవారని,చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విద్యావతి, బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రవణ్ కుమార్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, జనసేన నాయకులు కాల్వ రాజశేఖర్, యువ నాయకులు వెంకటేష్, సంపత్, రాజు, రాకేష్, హరీష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లే సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సారథి నగర్ మసీదు నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు త్రీ టౌన్ ముస్లిం ప్రజలకు భారీ ఎత్తున ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖమ్మం కార్పొరేషన్ నాగండ్ల దీపక్ చౌదరి, నాళ్ళ సతీష్, బాణాల లక్ష్మణ్, కన్నం కృష్ణ, దానాల రమణ, పత్తి శీను,ప్రార్థనలో పాల్గొని ఇఫ్తార్ విందు ప్రారంభించి ఈ సందర్భంగా యువ నాయకుడు తుమ్మల యుగంధర్ నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ముస్లిం సోదరులను ఉద్దేశించి హిందూ ముస్లింలందరూ సోదర సోదరీమణుల లాగా కలిసిమెలిసి ఉండాలని కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా బెధాభిప్రాయాలు లేకుండా సమాజంలో పరస్పర సహకారంతో ఉండాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ముందుగా రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినారు కార్యక్రమాలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈ హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ నజీర్ బోజట్ల సత్యనారాయణ, ఆసిఫ్ శశిముద్దీన్ బెల్లంకొండ వాసు దొబ్బల సురేష్ బుడిగం వెంకట్రావు దొబ్బల సౌజన్య ఎస్ కే జహీర్ వారా వారశివ శాసనాల తరుణ్ సారంగపాణి మరియుముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు వంటి మహనీయుల జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలంటూ అధికారులకు వినతి పత్ర రూపంలో కోరడం జరిగింది. బాలాపూర్ చౌరస్తాలో గల మహనీయుల విగ్రహాల వద్ద ఉన్న రైలింగ్, కరెంటు తీగల సమస్యను సరిచేసి జన సమీకరణకు తగ్గట్టుగా వివిధ ఏర్పాట్లు చేయాలని బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిండు భూపేష్ గౌడ్, జటావత్ శీను నాయక్, జిల్లా సౌందర్య విజయ్, పణిందర్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాల పంపిణీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి 60వ డివిజన్ లో రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదేశానుసారం మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మరియు జిల్లేలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ తన సొంత ఖర్చులతో కరోనా కాలంలో మొదలుపెట్టి గత ఆరు సంవత్సరాలుగా ముస్లిం మైనార్టీ కుటుంబాలకు, సోదరులకు, మహిళలకు రంజాన్ తోఫాలు ఇవ్వడం జరుగుతుంది, అందులో భాగంగానే బుధవారం నాడు 7వ సంవత్సరం రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ లోని వివిధ డివిజన్ (మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్) లోని మాజీ కార్పొరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కోఆప్షన్ మెంబర్ రజాక్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, సుర్వీలతా శేఖర్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పోరేటర్లు అబ్బన మోని గోపి యాదవ్, బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ కర్రె వెంకటేష్ కురుమ, తెలంగాణ రాష్ట్ర సాధన గౌరవ ఉద్యమకారులు ఐతరాజు వెంకటేష్, మహిళానాయకులు, నిర్మల, బిందు, సీనియర్ నాయకులు మద్ది యాదగిరి యాదవ్, తొలిసూరి నరసింహ యాదవ్, బెల్లి శివా యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, చందు సుదీప్ యాదవ్, శివకృష్ణ ముదిరాజ్, జక్కుల గోపాల్ యాదవ్, డోలా రమేష్, ముస్లిం మైనార్టీ సోదరులు గులాం మహమ్మద్, మహమ్మద్ అలీ, పాషా, సలీం, బషీరబి, షాహిరా, మాలన్, పర్వీన్, డివిజన్లలోని బిఆర్ఎస్ పార్టీ వివిధ పదాధికారులు పాల్గొన్నారు.



# బాలి వుడ్ నటి భూమి పర్యటనతో కోలుకులపల్లి లో జాతరా వాతావరణం

**కీర్తి శేషులు భట్టు రుక్మ రెడ్డి సేవలు ఆదర్శం గా తీసుకోవాలి. .**



**రంగారెడ్డి ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కోలుకులపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం (జణఖీ) ఆధ్వర్యంలో కీర్తిశేషులు భట్టు రుక్మారెడ్డి జ్ఞాపకార్థం తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తూ ఆదర్శంగా నిలిచిన ఈ ప్లాంట్ పనితీరును సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ బొక్క రావిరెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక ఆకర్షణగా బాలీవుడ్ నటి భూమి గ్రామానికి విచ్చేసి వాటర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఆమె ప్లాంట్ నిర్వహణ, గ్రామానికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకుని అభినందించారు.కీర్తి శేషులు భట్టు రుక్మ రెడ్డి సేవలను గ్రామం లో చాలా మంది ప్రజలు గొప్పగా చెప్పడం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ గర్వంగా ఉందని ఆమె కొనియాడారు. భూమి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు ఆమెతో ఉత్సాహంగా ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో గ్రామం మొత్తం జాతరను తలపించింది. ఈ సందర్శనతో గ్రామంలో కొత్త ఉత్సాహం నెలకొనడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణపై అవగాహన మరింత పెరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సర్పంచ్ భట్టు అనురాధ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఉగాది వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 18, క్రైమ్ మిర్రర్:** తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బుధవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం చెబుతూ వేడుకలను విద్యార్థులు సంతోషాల నడుము నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని వితరణ గావించారు.పాఠశాల ఆవరణాన్ని మామిడి తోరణాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఉగాది పచ్చడి యొక్క ప్రశస్థిని తెలియజేశారు. తెలుగువారికి చైత్ర శుద్ధ పాడ్యమితో నూతన సంవత్సరం



ప్రారంభమవుతుందని, తిది,వార,నక్షత్ర,రాశి ఫలాలతో పంచాంగం రూపొందించబడుతుందని, దీని ప్రకారమే కాలగమనంలో, ప్రకృతిలో మార్పులు , మనకు కనిపిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ..అందరికీ ఈ నూతన తెలుగు సంవత్సరాది విజయాలను చేకూర్చాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలంటూ బీజేపీ నేతల వినతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవికి బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని, యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం, నిరుద్యోగ భృతి అందించడం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి పథకం, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇంకా అమలు కాలేదని తెలుపుతూ, పేదల గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో సమర్పించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, బడంగ్‌పేట్ సర్కిల్‌లో ప్రజలు చెల్లించిన టాక్స్ ద్వారా వచ్చిన లక్షలాది రూపాయలను తప్పుదోవ పట్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సొంత ప్రయోజనాల కోసం పనులు చేయించుకుంటున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శిస్తూ, ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని చెరువుల పరిశుభ్రతను కాపాడాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, డివిజన్ పరిధిలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ని కోరడం జరిగిందని తెలిపారు.

## సోదరభావంతో జీవనం సమాజ అభివృద్ధికి మూలం : యేల్మేటి అమరేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం మల్లాపూర్ లోని వై ఏ ఆర్ కన్వెన్షన్ లో జల్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ ఐక్యత, సౌహార్దత, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి సోదరభావంతో జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం అక్కడి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మమ్మద్ జహంగీర్ వలి, భాను, వంగేటి మధుసూదన్ రెడ్డి, రాజేష్ ఠాకూర్, ఆంజనేయులు, డివిజన్ కు సంబంధించిన ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యువత వ్యాపార రంగంలో రాణించాలి

- ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్, మార్చి18, క్రైమ్ మిర్రర్:** నేటి పోటీ ప్రపంచంలో యువత వ్యాపార రంగంలో రాణించాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు .మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాన్విక కిరాణం దుకాణాన్ని బుధవారం అయన ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు.వ్యాపార ప్రోత్సాహకంలో భాగంగా 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని యజమానికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందడం సంతోషకరమని పేర్కొన్నారు.ఫౌండేషన్ ఎప్పుడూ కష్టాల్లో ఉన్నవారికి, కొత్తగా ఎదగాలనుకునే వారికి అండగా ఉంటుందని తెలిపారు.చిన్న చిన్న వ్యాపారాలను మనమందరం ప్రోత్సహించిన్నప్పుడే స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్ ,ఆలె చిరంజీవి,ఊదరి యాదయ్య, ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సీపీఎం పార్టీ బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ బాలాపూర్ సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు, బాలాపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహ, బాలాపూర్ మండల కమిటీ సభ్యులు దాసరి బాబు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బడంగ్పేట్ సర్కిల్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు గుర్రపు డెక్కతో నిండిపోయి దింతో స్థానిక ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్యనికి గురువుతున్నారని, దీంతో పాటు మండలంలోని చెరువులు, కుంటలు 60 శాతం కబ్జాలకు గురైన వాటిని షాటిలైట్ ద్వారా సర్వేలు చేసి ఎఫ్టీఎల్ హద్దురాళ్లు ఏర్పాటు, మీర్ పేట్ చౌరస్తా నుండి జిల్లెలగూడ వెళ్లే రహదారి గుంతలు కావడంతో వాహనదారులు స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాగే డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలంటు సిపిఎం మండల కమిటీ కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ యాదవ్, సుంకోజు యాదగిరి చారి, పార్టీ నాయకులు నీలం వెంకయ్య, మల్లికార్జున్, ఎల్లంకి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

- క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య తనిఖీ
- పారిశుద్ధ్యం, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి
- పది పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల పర్యవేక్షణ

**మంచిర్యాల మార్చి 18 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'ను జిల్లాలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హాజీపూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రణాళికలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే,మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా గ్రామీణ నీటి సరఫరా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రాయితీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరును ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం,ప్రభుత్వ పాఠశాలను సందర్శించి,విద్యార్థులకు అందుతున్న



వసతులను చంద్రయ్య తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం, మెరుగైన విద్యాబోధన అందేలా చూడాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. హాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా,తాగునీరు,అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రెవెన్యూ,విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టి ఎల్ ఐ ఎఫ్ పద్ధతి లో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ లో వెన్నెముక సమస్యలకు మెరుగన్న వైద్యం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన కందుల సూరమ్మ వయసు 55 సంవత్సరాలు అత్యంత తీవ్రమైన వెన్నపూస నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కు వచ్చిందని వెంటనే ఎక్రే తీసి ఎం ఆర్ ఐ స్కానింగ్ చెయ్యగా వెన్నుపూస ముందుకు జారి నరాలు బలహీనతగా మారాయని గుర్తించి ఆమెకు చాలా మెరుగైన పద్ధతి లో టి ఎల్ ఐ ఎఫ్ ( ట్రాన్స్ఫొర్నల్ లంబా ఇంటర్ బాడీ ఫీజనల్ సర్జరీ ) ని చేసి జారిన వెన్నపూసను యధావిధి స్థానానికి తీసుకొచ్చి ఫిక్స్ చేశామని అన్నారు . ఈ సర్జరీలో నరాలు డ్యామేజ్ అయే పరిస్థితులు ఏర్పడతాయి సమ్ టైం ఆ నరాల్లో ఉండే బలం తగ్గిపోతుందని అన్నారు . ఎక్కువ శాతం ఒంగి లేదా బరువు పనులు చేసే వారికి ఈ సమస్య వస్తుందని దీనివలన డే బై డే పనులు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు . అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మదుకిరణ్ ఎంతో నమ్మకమైన వైద్యులు . గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం ( రివషన్ సర్జరీస్ ) , వెన్నెముకలో పలుచోట్ల ఎముకలను అతికించడం (మల్టీ - లెవెల్ ఫ్యూషన్స్) , తీవ్రమైన వెన్నెముక గాయాలు మరియు కణితుల (తుమర్స్ ) వంటి కేసులను ఆయన




సమర్ధవంతంగా నిర్వహిస్తారు . ఆపరేషన్ కంటే ముందే కంప్యూటర్ సహాయంతో చేసే ప్లానింగ్, ఆపరేషన్ సమయంలో నరాలకు హాని జరగకుండా చూసి 'న్యూరో- మానిటరింగ్' వంటి పద్ధతుల ట్రీట్మెంట్ చేస్తారన్నారు .సంక్లిష్టమైన వెన్నెముక వైకల్యాల శస్త్రచికిత్స సవరణ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ కెర్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు . సింగపూర్లోని ఎన్ యూ ఎహె ఎస్ (చీఖనూ)తో సహా ప్రముఖ అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొంది స్కోలియోసిస్ సవరణ , మోషన్ ప్రిజర్వింగ్ వెన్నెముక ప్రక్రియలు మరియు నొప్పిని, కోలుకునే సమయాన్ని మరియు శస్త్రచికిత్స ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే హై-ప్రిసిషన్ మినిమల్లీ ఇన్వాసివ్ టెక్నిక్స్లో చేసిన కృషికి విస్తృత గుర్తింపు పొందారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాలకృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

# పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- 'పది'వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా,మార్చి 18.క్రైమ్ మిర్రర్ :** జిల్లాలో జరుగుతున్న పదవతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవతరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు,గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు. ప్రశ్నపత్రాలు,జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతర వ్యక్తులను వెళ్లకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా చూసుకోవాలన్నారు .జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని,పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా సీయోను నివాస ప్రార్థన మందిరం మొదటి వార్షికోత్సవం

**కోదాడ మార్చి (18 క్రైమ్ మిర్రర్):** కోదాడ మున్సిపల్ పరిధిలో తమ్మర నాలుగో వార్డ్ సీయోను ప్రార్థన మందిరంలో మొదటి వార్షికోత్సవం పాస్టర్ జాన్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ బాబు, వైస్ చైర్ పర్సన్ మల్లేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ, వైస్ చైర్ పర్సన్ మల్లేశ్వరి మాట్లాడుతూ..సీయోను ప్రార్థన మందిరం అభివృద్ధికి పాటుపడతానని, అలాగే ఒకటి రెండు,మూడు,నాలుగు వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత వార్డు కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. వార్డులో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ మున్సిపాలిటీని తెలంగాణలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. అనంతరం పాస్టర్ జాన్ పాల్ విజయ మున్సిపల్ చైర్ పర్సన్ నీ మరియు కౌన్సిలర్లనీ బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు, అనంతరం పాస్టర్ యేసుదాసు సందేశాన్ని ఇచ్చారు చర్చి మొదటి వార్షికోత్సవం సందర్భంగా దేవుని కృతజ్ఞత, ఐక్యత మరియు సంఘ వృద్ధి కోసం ప్రార్థనలు చేయడం జరిగింది, ముఖ్యంగా మొదటి సంవత్సరం నడిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, వచ్చే ఏళ్లలో సత్యం, ప్రేమ మరియు క్రీస్తు సువార్త వ్యాప్తి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలనీ పాస్టర్ ఏసుదాసు కోరారు, మొదటి వార్షికోత్సవ ప్రత్యేక ప్రార్థన పరలోకపు తండ్రీ, ఈ చర్చిని స్థాపించి మొదటి సంవత్సరం వరకు మీ కృపతో మమ్మల్ని నడిపించినందుకు వందనాలు. నీవు చూపిన ప్రేమకు, నిలబెట్టిన ఈ మందిరానికి స్తోత్రాలు ఐక్యత కొరకు ప్రార్థన: "ప్రభువా, మా సంఘంలో ఐక్యత, ప్రేమ పెరగాలి. పరిశుద్ధాత్మ ద్వారా మేము సత్యం, శాంతి మరియు ధర్మాన్ని వెంబడించేలా కృప చూపండి". సంఘ వృద్ధికి ప్రార్థన: "ఈ మొదటి వార్షికోత్సవంలో,




సంఘం ఆత్మీయంగా, సంఖ్యాపరంగా ఎదగడానికి ఆశీర్వదించండి. నూతన ఆత్మలు నీ వైపు తిరగడానికి, నీ సువార్తను ప్రకటించడానికి మమ్మల్ని వాడుకోండి". సంఘ పెద్దలకు జ్ఞానము, భక్తిని అనుగ్రహించి, నీ సంఘాన్ని నడిపించడంలో నీ దేవుని మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ ఉండేలానీ ప్రభువుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 4వ కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు, 3 వ వార్డు కౌన్సిలర్ గోపి శారద,1వ వార్డ్ కౌన్సిలర్ సామినేని రజిని నరేష్, గంధం పాండు, మరియు పాస్టర్లు, ప్రశాంత్ కుమార్, సైమన్, డేవిడ్, సామ్యూల్, మల్లంకి. మరియు సీయోను నివాస ప్రార్థన మందిర సంఘం తదితరులు పాల్గొన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎంహెచ్ఓ డాక్టర్ అనిత

- స్కానింగ్ కేంద్రాల నిర్వహణపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమీక్ష
- భ్రూణ హత్యల నివారణకు అందరూ సహకరించాలి
- అవగాహన గోడ పత్రాల ఆవిష్కరణ

**మంచిర్యాల మార్చి 18 (క్రైమ్ మిర్రర్):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, చేయించుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత స్పష్టం చేశారు. బుధవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల తన కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని ఆమె నిర్వహించారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లోని అల్ట్రా సౌండ్ మిషన్ల ద్వారా అందుతున్న సేవలపై ఈ సందర్భంగా సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ.. పీసీపీఎన్డీటీ చట్టం-1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లోపాలు ఉంటే తక్షణమే మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ప్రతి కేంద్రంలోనూ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పుస్తకాన్ని, మిషన్ల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. కేంద్రాల లోపల ఎలాంటి అనవసర ఫోటోలు ఉండరాదని, సేవా రుసుముల వివరాలను గోడలపై ప్రదర్శించాలని సూచించారు. కొత్త మిషన్లు కొనాలన్నా లేదా పాతవి తొలగించాలన్నా




ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు. 'భేటీ బచావో - భేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, సీ-సెక్షన్ ఆడిట్, మహిళా సంఘాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే వైద్య శిబిరాల కోసం రూపొందించిన అవగాహన గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. ప్రసాద్, డా. సుధాకర్, కమిటీ సభ్యులు డా. రాజ్ కిరణ్, రాంప్రసాద్, డా. ప్రశాంతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.


# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చల్ల రమేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ ప్రజలకు శ్రీ క్రోధి పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి.



కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, మరియు అభివృద్ధి కలగాలని వారు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని, ముఖ్యంగా రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలంటు వినతిపత్రం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు వంటి మహనీయుల జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలంటూ జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతి పత్ర రూపంలో లెజెండ్స్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కోరడం జరిగింది. జిహెచ్ఎంసి 60వ డివిజన్ కమల నగర్ కాలనీ దాసరి నారాయణరావు కాలనీ వద్ద ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద ఉత్సవ ఏర్పాట్లు అలాగే జన సమీకరణకు తగ్గట్టుగా వివిధ ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజెండ్రీ ప్రొడక్షన్ ఫోర్స్ అధ్యక్షులు బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త మాదరి రమేష్, జాయింట్ సెక్రెటరీ గోపిరెడ్డి, సాయి, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో సైకిళ్ల పంపిణీ ..

## కొలుకులపల్లి జడ్పీహెచ్ఎస్ లో సేవా కార్యక్రమాలు..

**రంగారెడ్డి ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొలుకులపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఇన్నోవాన్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) కింద పాఠశాలకు 70 వేయిలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నిధులతో సమీప గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే బాలికల కోసం సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. దీంతో విద్యార్థినుల ప్రయాణ సౌకర్యం మెరుగుపడింది. అదేవిధంగా పాఠశాలలో ఉన్న బోర్‌వెల్‌కు కొత్త మోటార్ అమర్చడంతో నీటి సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరం ఈసారి జిల్లా పరిషత్ హై స్కూల్, కొలుకులపల్లిలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొలుకులపల్లి గ్రామ సర్పంచ్ భట్టు అనురాధ, మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణ లక్ష్మి ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది వసంత విభావరి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల కలం నుంచి వెలువడిన కవిత. వసంత విభావరిలో విరిసిన వెలుగుల వేళ,పచ్చని ప్రకృతి పులకించి నవ్విన వేళ,గడపల గర్భ గృహమున మంగళ స్వరమై తెలుగు తల్లి పండుగగా ఉగాది అవతరించె. మామిడి తోరణాల పచ్చని తంతువులలో ఆశల అలలు అలరిస్తూ ఊగుచుండగా,వేప పుష్పాల చేదు గర్భిత గంధములో జీవన సత్యాల గూఢార్థం మౌనమై నిలిచె. కోకిల కూయు కంఠమున కలకల రాగములు ప్రకృతి మంగళ ధ్వనులై పరిమళించగా వసంత సమీర మృదుస్పర్శ సన్నిధిలో నూతన సంవత్సర స్వప్నాలు సుస్వాగతించె. మామిడివేపల మేళన రసమూర్తిగా ఉగాది పచ్చడి రూపమై వెలిసిన వేళ, చేదు తీపిపులుపుకారంఉప్పుల రుచులలో జీవిత చక్రం సత్యమై ప్రతిధ్వనించె. సంస్కృతి సుమములు వికసించు వేళ,సంప్రదాయ దీపములు ప్రకాశించు వేళ,ప్రకృతిమనుజ బంధమది పావనమై భూమి ఒడిలో నిత్యమై నిలిచియుండె. అందుకే ప్రతి ఉగాది ప్రబోధమై,పచ్చని మామిడి పుటల పలుకులలో వేప పుష్ప సుగంధ విరిసిన వేళ, కోకిల గానామృత తరంగములలో ప్రకృతి సాక్షిగా మన జీవన గాథకు కొత్త ఆది కొత్త ఆశ కొత్త మార్గమై నిలిచె. ప్రకృతితో కలిసి జీవిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, కొత్త ఆశలతో ముందుకు సాగాలి అని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు పకృతి మెచ్చిన ఉగాది పండుగ శుభాకాంక్షలు అంటున్న పత్తిపాటి మంజుల.

# మూడవ రోజుకు చేరిన రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలని నిరవధిక నిరాహార దీక్ష





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ ను ఈ అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు అన్ని వర్గాల నుండి మద్దతు పెరుగుతుంది.మండలంలోని రజక,మండల మెడికల్ షాపుల, పాత్రికేయుల,వివిధ సామాజిక సంఘాల నాయకులు, విద్యార్థినీ,విద్యార్థులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ విషయమై మండల సిపిఎం నాయకులు,రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తదితరులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పరిస్థితి వివరించి, 100 పడకల ఆసుపత్రి మంజూరు కోసం వినతి పత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఆసుపత్రి మంజూరుకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓలను క్షేత్ర సందర్శన చేసి వివరాలు అందించాలని కోరారు.

# పారుపల్లిలో రంజాన్ తోఫా పంపిణీ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో బుధవారం రోజు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య సౌజన్యంతో ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ తోఫాను సర్పంచ్ దయల మాధవి శ్రీనివాస్ అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పృథ్వి, ఉప సర్పంచ్ తవిటి మల్లారెడ్డి, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తవిటి నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బండ హంస నర్సయ్య, మాధవరెడ్డి, కొంరెల్లి, కదిరం ఆంజనేయులు, ఎండీ మౌలానా, గుండా సోమరాజు, షార్పోద్దీన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవిందర్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చ్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం బుధవారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు మండల వినియోగదారుల ఫోరం చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి మండల ప్రజలకు పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వెలుగొందాలనీ కోరుకుంటూ ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# శంకర్ పల్లి నూతన సి ఐ ను మర్యాదపూర్వకంగా కలసిన శంకర్ పల్లి మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బొల్లారం ప్రశాంత్ రెడ్డి




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సి ఐ మీర్ ముధస్సర్ అలీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్ పల్లి మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బొల్లారం ప్రశాంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతి భద్రతలకు పరిరక్షణకు కృషి చేస్తానని అందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్,మల్లికార్జున్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా సికే ఉపేందర్

**నియామక పత్రం అందజేషిన వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా సికె న్యూస్ చైర్మన్ ఉపేందర్ ను నియమిస్తూ టిజెఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ నియామక పత్రాన్ని అందజేశారు.వాటితో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఇంచార్జ్ గా అదనపు బాధ్యతలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిజెఏ యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని జర్నలిస్ట్ సమస్యల నివారణ కొరకు ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలబడాలన్నారు. నియామక పత్రం అందుకున్న అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు పదవికి న్యాయం చేస్తానని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రమణారావు కు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి ఎన్ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు ఎన్ యూ జెఐ ఉపాధ్యక్షులు రాజేంద్రనాద్ ప్రధాన కార్యదర్శి గౌరీ రాష్ట్ర యూనియన్ నాయకులు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

